# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

**పత్రికా ప్రకటన-1** **తేది. 20-10-2014**

ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడడంలో పోలీసులది అత్యంత ముఖ్యమైన పాత్ర అని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కొనియాడారు. ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల రక్షణ, ప్రజల ఆస్తుల భద్రత కోసం పోలీసులు చేసిన త్యాగాలను ముఖ్యమంత్రి గుర్తు చేశారు. విధి నిర్వహణలో విలువైన ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ముఖ్యమంత్రి నివాళులు తెలిపారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శాంతి, భద్రతల రక్షణలో మరింత ఖచ్చితంగా వ్యవహరించడం ద్వారా పోలీసు అమరుల త్యాగానికి సార్థకత చేకూర్చాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. పోలీసు అమర వీరుల స్మారక దినోత్సవం అందరిలో అలాంటి త్యాగస్ఫూర్తిని రగిలించాలని ఆకాంక్షించారు.

---

సిపిఆర్ఓ టు సిఎం